ప్రజాశక్తి

శుక్రవారం 7 ఏప్రిల్ 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కృష్ణా నూతన కలెక్టర్‌గా పి.రాజబాబు

- ఎన్‌టిఆర్ జెసిగా పి.సంపత్‌కుమార్
- బాపట్ల కలెక్టర్‌గా పి.రంజిత్ బాషా బదిలీ
- సిసిఎల్‌ఎ జాయింట్ సెక్రటరీగా ఎన్‌టిఆర్ జిల్లా జెసి నుపూర్ నియామకం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా నూతన కలెక్టర్‌గా పి.రాజబాబు నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఉన్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా పి.సంపత్ కుమార్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. వీరిద్దరి నియామకంపై ప్రభుత్వం గురువారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో భారీగా జరిగిన ఐఎఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసింది. ఆయన జిల్లాల పునర్విభజన సమయంలో కృష్ణాజిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఏడాదిపాటు ఇక్కట కలెక్టర్‌గా ఉన్నారు. గ్రామ దర్శిని అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి పల్లెల్లో నిద్రచేసి గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కృషి చేశారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రయత్నించి అందరి మన్ననలు పొందారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ కుమార్‌ను సిసిఎల్‌ఎ జాయింట్ సెక్రటరీగా నియమించింది.




నూతన కలెక్టర్ పి.రాజబాబు, నూతన జెసి పి.సంపత్‌కుమార్




బదిలీ అయిన కలెక్టర్ పి.రంజిత్ బాషా, జెసి నుపూర్ అజయ్

గన్నవరం టిడిపిలో భగ్గుమన్న విభేదాలు

- నేతల సమక్షంలోనే తెలుగు తమ్ముళ్ల బాహాబాహీ
- అసహనంతో వెళ్లిపోయిన కొనకళ్ల, కొల్లు, బోడే

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్లో జాతీయ రహదారిపైనే టిడిపి కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన ఉన్న నేపథ్యంలో గురువారం జంక్షన్లో టిడిపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ ఎంపి, టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, పెనమలూరు మాజీ ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు హరిబాబు హాజరయ్యారు. అయితే సమావేశం ముగిసిన తర్వాత నేతలు బయటకు వెళుతున్న సమయంలో హనుమాన్‌జంక్షన్‌కు చెందిన వీరమాచినేని బుజ్జి, కాకులపాడుకు చెందిన జాస్తి భూపతి, తిప్పలగుంటకు చెందిన మొవ్వ వెంకటేశ్వరరావు తదితర కార్యకర్తలు వారికి ఎదురువెళ్లి పార్టీ మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, కార్యదర్శి సురేష్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ పార్టీ కార్యక్రమాల సమాచారం తమకు చెప్పడం లేదని ఫిర్యాదు చేశారు. ఏ కార్యక్రమానికీ తమను పిలవడంలేదని, సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. బాపులపాడులో కొంతమంది వ్యక్తులు పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, వారిని పార్టీ నుండి బయటకు పంపకపోతే పార్టీ మనుగడ సాధించలేదని అన్నారు. దీంతో పార్టీ మండల కార్యదర్శి సురేష్, మరికొంతమంది కల్పించుకొని "దొంగ నా కొడకల్లారా.. పార్టీని నాశనం చేస్తోంది మీరు" అంటూ దూర్భాషలాడారు. అంతేగాక కోపంతో ఊగిపోతూ ప్రత్యర్థు లపైకి దూసుకెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు దయ్యాల రాజేశ్వరరావు కూడా ప్రత్యర్థులకు గట్టిగా సమాధానం ఇచ్చారు. నేతల సమక్షం లోనే టిడిపిలోని రెండు గ్రూపుల వారు జాతీయ రహదారిపై బాహాబాహీకి దిగారు. ఒకరినొకరు నెట్టుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఈగొడవ జరుగుతుండగానే నేతలు అసహనంతో కారెక్కి వెళ్లిపోయారు. ఆ తర్వాత రెండు గ్రూపుల వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. టిడిపి గ్రూపుల మధ్య నెలకొన్న విభేదాలు నేతల సాక్షిగా మరోసారి బహిర్గతం కావడంతో ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.




బాహాబాహీకి దిగిన తెలుగు తమ్ముళ్లు

13న చంద్రబాబు జంక్షన్ రాక

"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న నూజివీడులో జరిగే సభలో టిడిపి అధినేత చంద్రబాబు పాల్గొంటారు. 13న హనుమాన్ జంక్షన్‌కు వస్తారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ జరిగే సభలో మాట్లాడతారు. అనంతరం చంద్రబాబు గుడివాడ వెళతారు.

సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు రద్దు చేయకపోతే

టెన్త్ మూల్యాంకనం బహిష్కరణ

ఉపాధ్యాయుల ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులను రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి మూల్యాంకనాన్ని బహిష్కరిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నంలోని జిల్లావిద్యాశాఖ కార్యాలయం ఎదుట గురువారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతాధికారులు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించడాన్ని యుటిఎఫ్ స్వాగతిస్తుందన్నారు. పాఠశాలల పర్యవేక్షణ సందర్భంలో ఉపాధ్యాయుల లోపాలను గుర్తించి, తెలియజేయుటలో ఎటువంటి భిన్నాభిప్రాయంలేదన్నారు. అయితే లోపాలు సరిచేసే పేరుతో సస్పెండ్ చేయడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం సరికాదన్నారు. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాధికారులు లోపాలను సరిదిద్దకుండా, ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయిస్తూ , చిన్నచిన్న పొరపాట్లకు వారిని బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.ఎ.ఉమామహేశ్వర రావు, ఎస్.పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. కష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.కనకరావు, జె.లెనిన్‌బాబు మాట్లాడుతూ పలు యాప్‌లు, బోధనేతర పనులు, పాఠశాల సమయాల్లో డిజిటల్ శిక్షణలతో ఉపాధ్యాయులపై పనిభారం అధికమైందన్నారు. దీంతో వారు తీవ్ర మానసిక ఒత్తిడికి, ఆందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలతోపాటు గుణపాఠాలు కూడా చెబుతారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం డిఇఒ కార్యాలయ సూపరింటెండెంట్లు పవన్ కుమార్, శ్రీనివాసరావులకు వినతిపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు నీలం ప్రభాకరరావు, సహాధ్యక్షులు ఎం.డి.షౌకత్ హుస్సేన్, జిల్లా కోశాధికారి ఎం.వరప్రసాద్, జిల్లా కార్యదర్శులు పి.రవీంద్ర ప్రసాద్, ఎన్.వెంకటేశ్వరరావు, టి.సీతారామయ్య, అబ్దుల్ హబీబ్, టి.నాగేశ్వరరావు, టి.గంగరాజు, ఎల్. సుభాషిణి, ఎ.వి.వరలక్ష్మి, వి.రవిబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు పి.ప్రసాదరావు, కె.భగీరథి తదితరులు పాల్గొన్నారు.



డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు

ఇంటి వద్దకే ఆధునిక ఉచిత వైద్య సేవలు


'ఫ్యామిలీ డాక్టర్' ప్రారంభోత్సవంలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - వీరులపాడు : ప్రజలందరికీ వారి వారి గ్రామాల్లోనే ఉచితంగా ఆధునిక వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కలెక్టర్ ఢిల్లీ రావుతో కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వైద్య రంగంలో ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ప్రతి మండలానికీ కనీసం రెండు పిహెచ్‌సిలు, ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు డాక్టర్లను 104 వాహనంతో అనుసంధానం చేస్తారని చెప్పారు. ఒక డాక్టర్ పిహెచ్‌సిలో ఉంటే మరో డాక్టర్ ప్రతిరోజూ తనకు కేటాయించిన గ్రామాల్లోని డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలు అందిస్తారని చెప్పారు, తనకు కేటాయించిన అదే గ్రామాన్ని వైద్యుడు నెలలో కనీసం రెండుసార్లు సందర్శించి వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా

(మిగతా 6లో)

రంజాన్ వేళలు

వారం		వేళలు
శుక్రవారం	ఇఫ్తార్	6.40
శనివారం	సహరి	4.47



సంక్షేమ పథకాలను వివరించాలి : సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి వివరించాల్సిన గురుతర బాధ్యత జే.సి.ఎస్ కన్వీనర్లు, గహ సారధులదే అని శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీ నుండి జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరగనున్న దష్ట్యా గురువారం జగ్గయ్యపేట పట్టణం బి కన్వెన్షన్ నందు జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, ఎటుపట్టు గ్రామాల మండలాల సచివాలయాల కన్వీనర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలను బ్రోచర్లు, కరపత్రాల ద్వారా ప్రజల వద్దకు తీసుకువెళ్లి అందజేయడం ద్వారా గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలు మన ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని, సంక్షేమాన్ని వారికి గుర్తు చేస్తూ వారితో మమేకమయ్యేలా సచివాలయ కన్వీనర్లు, గహ సారధులు కషి చేయాలని కోరారు, ఇప్పటికే నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, హాస్పిటల్స్, గత ప్రభుత్వం చేయని అభివద్ధినీ ప్రభుత్వం చేసి చూపించిందని, అలాగే ఈ కార్యక్రమం ద్వారా గత ప్రభుత్వం చెయ్యని అభివద్ధిని, సంక్షేమాన్ని మన ప్రభుత్వం చేసిన తీరును వివరించాలని అప్పుడే జగనన్న లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రతిపక్షం, పచ్చ మీడియా చేస్తున్న దశప్రచారాలను సమర్థవంతంగా తిప్పి కొట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, ఎన్టీఆర్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కొరివి చైతన్య, మండలల సచివాలయాల కన్వీనర్లు దొంగల జానకి రామయ్య, కన్నమాల శామ్యూల్, లేళ్ల నాగేందర్ రెడ్డి, దేవినేని నాగేశ్వరరావు, ఎంపీపీలు పాల్గొన్నారు.

పలు విభాగాల అధ్యక్షులు నియామకం.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శిగా చిలుకూరి శ్రీనివాస్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులుగా మండవ శ్రీనివాస్ గౌడ్, అదేవిధంగా మండల రైతు విభాగం అధ్యక్షులుగా పల్లెబోయిన యలమందరావు, గండ్రాయి గ్రామ పార్టీ అధ్యక్షులుగా కనపర్తి ప్రసాద్ ను సామినేని ఉదయభాను నియమించారు. ఈ సందర్భంగా నియమితులైన వారందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేయాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని తెలిపారు.



మాట్లాడుతున్న ఉదయభాను

వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : సిడిపిఒ



ప్రజాశక్తి - గంపలగూడెం : కేంద్ర శిశు సంక్షేమ శాఖ ప్రవేశపెట్టిన వాత్సల్య పథకాన్ని అందరూ సద్విని యోగం చేసుకోవాలని తిరువూరు సిడిపిఓ వి. సత్యవతి కోరారు. గురువారం ఈ పథకం గురించి మాట్లాడుతూ, పుట్టిన బిడ్డ నుండి 18 సంవత్సరాల లోపు ఆడపిల్లల తల్లి లేదా తండ్రి ఇద్దరు లేని వారైనా ఈ పదాకానికి అర్హులుగా ఉంటారని తెలిపారు. ఇందులో ప్రతినెల 4000 రూపాయలు స్కాలర్షిప్ పొందవచ్చునని వివరించారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ మహత్తర పథకాన్ని అర్హులందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అదనపు వివరాలకై ఆయా స్థానికంగా ఉన్న ఐసిడిఎస్ కేంద్రాలను సంప్రదించాలని సత్యవతి వివరించారు

నూరు శాతం పన్నుల వసూలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : అంబాపురం, జక్కంపూడి గ్రామ పంచాయతీ ల్లో నూరు శాతం పన్నులు వసూలు చేశారు. అంబాపురం గ్రామ పంచాయతీ 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు ఆరియర్ కింద రూ.3,18,683, కరెంట్ కింద - రూ.25,79,946 లు మొత్తం రూ.28,98,629 వసూలు చేశామని సర్పంచ్ సీతయ్య తెలిపారు. అదేవిధంగా జక్కంపూడి లో రూ.15,66,614 లు వసులు చేసినట్లు ఇఓ భారతి చెప్పారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీ ల్లో సిబ్బందిని ఎంపిడి ఓ. శేషగిరిరావు, సర్పంచ్ సీతయ్యలు సత్కరించారు.

అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : అజిత్‌సింగ్ నగర్ పరిధిలో గల 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలో మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని), సహకారంతో గురువారం అన్నా క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమం టిడిపి నాగవంశ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ఎరుబోతు రమణ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ టిడిపి అధ్యక్షులు బోని నాని, ఎం. వెంకటేశ్వరరావు, వేణుగోపాల్, కబీర్, ఎన్. శివ, కొండా, అశోక్, రఘు, పాండు, లీల పాల్గొన్నారు.

ముసాఫిర్ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గత రంజాన్ మాసంలో ఈద్గా వద్ద ముసాఫిర్ ఖానా నిర్మాణం చేస్తానన్న మాటకు కట్టుబడిన మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ముసాఫిర్ ఖానాకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ సత్తార్, ముస్లిం పెద్దలు బాబు గారు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ అన్వర్, విజయవాడ పార్లమెంట్ పార్టీ కార్యదర్శి షేక్ మదార్ సాహెబ్, అమీర్,అసదుల్లా, ముజీం, అక్బర్ పాల్గొన్నారు.

కాల్వలో దిగిన యువకుడు మృతి

ప్రజాశక్తి - భవానీపురం: డ్రోన్ ఏఐఇ టెక్నాలజీ వారి ద్వారా గాయత్రి ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది మంది రెండు నెలల క్రితం విజయవాడ పరిసర ప్రాంతాలలో సర్వే పనులు చేస్తున్నారు. వీరికి గొల్లపూడి పంట కాలువ రోడ్డులో వున్న రైతు భరోసా కేంద్రంలో వసతి కల్పించారు. చీరాల ఈపూరుపాలెంకు చెందిన బూదాటి వెంకట కల్యాణ్ (17), ఊట్ల సతీష్, బాట్టు శివ, శేష్ వెనిచెర అలెక్స్ జెడ్సన్, వేరే ప్రాంతాలకు చెందిన మరో ఐదుగురు మొత్తం తొమ్మిది మంది కలిసి రైతే భరోసా కేంద్రంలో నివాసం వుంటున్నారు. ఈ నెల 5వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో ఆరుగురు స్నేహితులు రోజులాగానే పని ముగించుకుని స్నానం చేద్దామని గొల్లపూడి శ్రీనివాసనగర్ ఎదురుగా వున్న పంట కాలువలో దిగారు. అక్కడ స్నానంకు దిగిన వెంకట కళ్యాణ్ నీటిలో మునిగిపోయాడు. భవానీపురం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రేపాక



ప్రజాశక్తి -తిరువూరు : అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తిరువూరు రచయితల సంఘం అధ్యక్షులు రేపాక రఘునందన్ నియమితు లయ్యారు. అరసం ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ విజయవాడలో రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యుడు వల్లూరి శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రచించిన ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి పుస్తకాన్ని శివప్రసాద్ ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ రచయిత పేరును అందరికీ తెలిసేలా కషి చేస్తున్న రఘునందన్ కు అభినం దనలు తెలిపారు. అనంతరం అరసం జిల్లా కార్యవర్గ ఎన్నిక జరుగగా అధ్యక్షుడిగా కొప్పర్తి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా పరుచూరి అజయ్ కుమా ర్, ఉపాధ్యక్షులుగా మోదుమూడి మురళి, సరికొండ నరసింహరాజు, కార్యదర్శులుగా మోతుకూరి అరుణ్ కుమార్, రేపాక రఘునందన్ తో సహా మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులు గా ఎన్నికయ్యారు. సాహిత్యాభివద్ధికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న రేపాక రఘునందన్ మరియు సరికొండ నరసింహ రాజు అరసం రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా నియమితులయ్యా రు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం ద్వారా, పత్రికల ద్వారా అనేక కవితలు, కథలు వ్యాసాలు, వెలువ రించిన రఘునందన్ ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను తెలుగు, హిందీ భాషలలో చేయించడమే కాక ఇటీవల భారత దేశంలోనే మొదటిసారిగా పైడిమర్రి ముఖచిత్రంతో పోస్టల్ కవరు విడుదల చేయించడంలో విశేష కషి చేశారు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం పట్ల తిరువూరు రచయి తల సంఘం సభ్యులు, సాహిత్యా భిమానులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

ప్రజాశక్తి-కంచికచర్ల : కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా కంచికచర్ల లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కాగడాల ప్రదర్శన, ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేచించి మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. బీజేపీ పాలనలో దేశం అప్పు లక్షల కోట్లుకు చేరిందన్నారు. అదే సమయంలో కార్పొరేట్ల ఆస్తులే అదే స్థాయిలో పెరిగాయని ఆరోపించారు. దేశ సమైక్యత అంటూ మాటలు చెబుతూ దేశ సంపదను వారి ఆర్థిక మిత్రులకు కేంద్రం ప్రధాని మోడీ కట్టబెడుతోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, అక్కల ప్రసాద్,చెరుకు ఆనంద రావు, నాయకులు పోతురాజు థామస్ పాల్, విజయవాడ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దేవరకొండ శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కర్ల శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ పథకాలు ప్రతి గృహానికి చేరాలి : వైసిపి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గృహానికి చేరేలా చూడాలని రెడ్డిగూడెం జడ్పిటిసి సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. అన్నేరావుపేట, నాగులూరు, కూనప రాజుపర్వ గ్రామ సచివాలయాలలో జరిగిన గహ సారధులు, సచివాలయాల కన్వీనర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క కుటుంబంలో ఉపయోగించుకుంటున్నారని, ఈ సంక్షేమ కార్యక్రమా లను ప్రతి ఒక్కరికి వివరించవలసిన అవసరం గహ సారధులకు, సచివాలయాల కన్వీనర్లుకు ఉందని తెలిపారు. రెడ్డిగూడెం మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, కూనపరాజు పర్వ సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ తోటకూర రవి బాబు, కన్వీనర్లు పాల్గొన్నారు.

పెన్షన్ అందజేత

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక వడ్డెర కాలానికీ చెందిన చింతల వెంకటేశ్వరరావు గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. బాధితుడికి ప్రభుత్వం నుండి మంజూరైన పెన్షన్ (డయాలసిస్) 10000 వేల రూపాయలను గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అందించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యురాలు బండి నాగమణి, వెల్ఫేర్అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కష్ణ మోహన్ , మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడి హేయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కోర్టులో తన విధులు ముగించుకొని తిరిగి కార్లో ఇంటికి వెళ్తుండగా స్థానిక ఎస్సై మహేంద్రవరం న్యాయవాదిపై దాడి చేయటం దారుణమని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాక కాంతారావు, సీనియర్ న్యాయవాది జోనబోయిన శ్రీనివాసరావు అన్నారు. న్యాయవాదిపై దాడికి నిరసనగా గురువారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నినాదాలు చేశారు. ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆంజనేయులు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ధనుంజయుడు, ఇవి జె, జగన్నాథరావు, కాసర గడ్డ నాగేశ్వరావు, గోనెల వెంకటేశ్వరావు, గౌడ్, కష్ణయ్య, కిషోర్, రాజేష్, గాంధీ, బెజవాడ బిక్షమయ్య పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మోడల్ కాలనీకి చెందిన తోటకూర దుర్గ, మల్లమ్మ ఆధ్వర్యంలో 30 కుటుంబాల మహిళలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. గురువారం నందిగామలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపిలో చేరిన వారికి ఆమె పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, ఎంపిటిసి రొంపిచర్ల శ్యాం పట్టణ టిడిపి అధ్యక్షుడు వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొల్లా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వత్సవాయి : మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లా తులసమ్మ , బొల్లా పిచ్చయ్య, ఉప సర్పంచ్ ప్రసాద్ రమేష్ మాజీ ఉపసర్పంచ్ షేక్ సొందుమియ, మాజీ ఉపసర్పంచ్ ప్రసాదపు గోపాలరావు, వత్సవాయి రాంబాబు, గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు బొల్ల వెంకట సాయి, బొల్లా లక్ష్మణరావు, సాధినేని హరికష్ణ, సాదినేని కష్ణమూర్తి, నల్లజాల వెంకటేశ్వరరావు, సంపసాలమంగయ్య, సాదినేనిరామకష్ణ, బొల్లానాగేశ్వరరావు, షేక్ జానీ, ప్రసాద్ శ్రీనివాసరావు, ప్రసాదపు వెంకటేశ్వర్లు, పర్సా గోపీనాథ్, గంగవరపు హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులపై దాడికి నిరసన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : న్యాయవాదులపై జరుగుతున్న దౌర్జన్యాలకు స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని అసోసియేషన్ భవనం వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు. విధులకు గైర్హాజర్ అయ్యారు. భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తరచుగా న్యాయవాదులపై జరుగుతున్న దౌర్జన్యాలు, కొంతకాలం క్రితం నార్త్ న్యూఢిల్లీలో ప్రముఖ న్యాయవాది వీరేంద్ర కుమార్ నార్వాల్ ను పట్టపగలు నడిరోడ్డుపై చంపడం దురదృష్టం కరమని తెలిపారు. రాజమండ్రికి చెందిన దుగ్గిరాల సుభాష్‌పై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించడం కూడా బాధాకరమైన విషయమని చెప్పారు. రాజ్యాంగ వ్యవస్థల్లో ఒకటైన న్యాయ వ్యవస్థలోని న్యాయవాదులు, కుటుంబాలపై అనేక రకాలుగా దౌర్జన్యాలకు పాల్పడటం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. అయితే రాజస్థాన్ రాష్ట్రంలో అడ్వకేట్ ప్రొడక్షన్ యాక్షన్ తీసుకురావడం ఆనందించదగ్గ విషయమన్నారు. మన రాష్ట్రంలో కూడా అడ్వకేట్ ప్రొడక్షన్ యాక్ట్ తీసుకువచ్చి న్యాయవాదులపై జరుగుతున్న దౌర్జన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చీలి మునసయ్య, మాదివాడ వెంకట నరసింహారావు, జవహర్ లాల్ నెహ్రూ, మడమల చలపతి మస్తానమ్మ, న్యాయవాదులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సుభాష్ చంద్రబోస్

వైసిపికి పరుచూరి రాజీనామా

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన పరుచూరి సుభాష్ చంద్రబోస్ గురువారం వైసిపి కి రాజీనామా చేశారు. ముందు చూపు లేని ప్రభుత్వ విధానాల కారణంగా తన అసంతృప్తిని వ్యక్తపరుస్తూ వైసిపి పార్టీ సభ్యత్వానికి, జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని పార్టీ కార్యాలయంకు పంపిస్తున్నట్లు తెలిపారు. తన అనుచరులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని తెలియజేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభ సమయంలో ఇడుపులపాయ నుంచి జగన్మోహన్ రెడ్డితో కలిసి నడిచిన పరుచూరి సుభాష్ చంద్రబోస్ వైసీపీని వీడటం పట్ల పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపేయాలని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : శ్రీకాకుళంలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని ముదిరాజ్ ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీకి చెందిన ప్రతినిధులు గురువారం తహసీల్దార్ బి.రామానాయక్ కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. శ్రీకాకుళం రెవెన్యూ పరిధిలో ముదిరాజ్ ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధీనంలో 110 ఎకరాలు ఉందన్నారు. ఆ భూమిపై 80 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. మా సొసైటీ ఆధీనంలో ఉన్న భూమిలో ఇసుక తవ్వకాలు జరుగుత ఉన్నాయని తహసీల్దార్ కు వివరించారు. ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాల విషయమై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తుందన్నందున ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కోడి శ్రీనివాసరావు, నాగరాజు, శంకర్ రావు, రామారావు తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి : న్యాయమూర్తి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించేందుకు ప్రజలకు ఆరోగ్యం అత్యంత అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కెవి రామకృష్ణయ్య అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నేపథ్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఎన్నో ప్రాముఖ్యమైన రోజులు జరుపుకుంటున్న తరహాలోనే 1948 వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్ణయంతో 1950 ఏప్రిల్ 7 వ తేదీ నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటు న్నామని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యము అన్నది దీని ముఖ్య ఉద్దేశమన్నారు. దేశ భవిష్యత్తు, ప్రగతికి, ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రజలు తమ ఆరోగ్యాలు కాపాడు కోవాలని కోరారు. అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పదో తరగతి పరీక్షా కేంద్రం తనిఖీ



పరీక్షా కేంద్రం వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న సిఐ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో ఏడు పరీక్షా కేంద్రాలలో గురువారం నిర్వహించిన పదో తరగతి హిందీపరీక్షకు 578 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్‌వి నారాయణ పరిశీలించారు.కాజ పరీక్షా కేంద్రంలో 59 మంది, కొసూరు (ఓఎస్ఎస్‌సి) పరీక్షా కేంద్రంలో 89 మంది, పెడసనగల్లు పరీక్షా కేంద్రంలో 77 మంది, మొవ్వ"ఏ" కేంద్రంలో 125 మందికి ఒక విద్యార్థి గైర్హాజరవగా 124 మంది, మొవ్వ"బి" కేంద్రం (ఒకేషనల్‌)లో 112 మందికి ఇద్దరు ఆబ్సెంట్ కావడంతో 110 మంది, కూచిపూడి (ఓఎస్ఎస్‌సి) పరీక్షా కేంద్రంలో 65 మంది, నిడుమోలు పరీక్షా కేంద్రంలో 51 మందికి ఒకరు గైర్హాజరవగా 50 మందిపరీక్షలు రాసినట్లు మండల విద్యాశాఖ అధికారి నారాయణ పాలెం శివ శంకర్ రావు తెలిపారు.



టెన్నికాయిట్ పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు సతీమణి మండలి ప్రభావతి దేవి స్మారక టెన్నికాయిట్ పోటీలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ముగిశాయి. అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జిల్లాస్థాయిలో ఈ పోటీలు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి 28 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. బుద్ధ ప్రసాద్ సతీమణి విజయలక్ష్మి పోటీలను ప్రారంభించారు. ఘంటసాల మండలం పెదకళ్ళేపల్లి, కంకటావ, గొడవర్రు-ఎ, గొడవర్రు-బి జట్లు సెమీఫైనల్స్ చేరుకున్నాయి. ఇందులో గొడవర్రు-ఎ, కంకటావ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్ పోటీల్లో గొడవర్రు-ఎ విన్నర్‌గా నిలవగా కంకటావ జట్టు రన్నర్‌గా నిలిచింది. వీరికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సతీమణి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు టి.రత్నకుమారి, కె.పూర్ణచంద్రరావు, డి.వెంకటేశ్వరరావు, జి ఎల్ ప్రసాద్, కె.ఫణీంద్ర, బి.శేషగిరి, ఎ.రామారావు, ఉదయ్ కుమార్, వి.నాంచారయ్య, శ్రీకాంత్, మారుతి, భాను ప్రకాష్, వీరబాబు, రవికుమార్, చలమేశ్వరరావు పోటీలకు ఎంపైర్లుగా వ్యవహరించారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : టిడిపి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 13వ తేదీన గుడివాడలో నిర్వహించే బహిరంగ సభకు గ్రామాల్లోని ప్రజలను సమీకరణకు కార్యకర్తలు కృషి చేయాలని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి అన్నారు. గుడివాడ టిడిపి పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు మండల పార్టీ కార్యాలయం వద్ద గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామం నుంచి టిడిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు తరలివచ్చేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. టిడిపి పార్టీ మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగం ఆరోపణలకు ఖండన

ప్రజాశక్తి-గన్నవరం : ఎంఈఎఫ్ గన్నవరం కమిటీ సమావేశం గురువారం జరిగింది. కమిటీ అధ్యక్షులు బి. కోటేశ్వరరావు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల నిర్వహణకు ఉద్యోగుల నుంచి రూ.1,33,600 విరాళాలు సేకరించామని, అందులో రూ.1,18,930 ఖర్చు పెట్టామని, రూ.14,670 మిగిలినట్లు సభ్యుల దక్షికి తెచ్చారు. తాను నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు ఒకరు అసత్య ప్రచారం చేస్తున్నారని, దానిని ఎంఈఎఫ్ ఉద్యోగులు ఎవరు నమ్మవద్దని పేర్కొన్నారు. కమిటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని తీర్మానించారు. మాజీ అధ్యక్షులు రాబర్ట్ క్లైవ్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ఈ సమావేశంలో కార్యదర్శి కే.రాజేష్, పలువురు పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని దుర్గాపురం ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, పట్టణ యువజన విభాగా అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, వైఎస్ఆర్‌సిపి నాయకులు చిరంజీవి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బైకును ఢీకొట్టిన కారు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక విజయవాడ రోడ్డులోని స్థానిక లక్ష్మీరామా సెంటర్లో వద్ద బైకును కారు ఢీ కొట్టిన సంఘటనలో గురువారం ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక విజయవాడ రోడ్డులోని లక్ష్మీరామ సెంటర్లో రాంగ్ రూట్లో వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో మండవల్లి మండలం చావలిపాడుకు చెందిన అక్షయ్, నవీన్‌లకు గాయాలయ్యాయి. చావలపాడు నుండి విజయవాడ అమ్మవారి గుడికి పాదయాత్రగా వెళ్తున్న బృందానికి అక్షయ్, నవీన్ అల్పాహారం తీసుకెళ్తుంగా ఈ ప్రమాదం జరిగినట్లు సహచరులు తెలిపారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇరువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య నిమిత్తంగా విజయవాడ తరలించారు.

యర్రరెడ్డిపాలెంలో 'గడపగడపకూ మనప్రభుత్వం'



ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని మూడవ సచివాలయం యర్రరెడ్డిపాలెం గ్రామంలో అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి గురువారం 'గడపగ డపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ ఉచిత పంటల బీమా, వైఎస్ఆర్ ఇన్పుట్ సబ్సిడీ, వైఎస్ఆర్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా వంటి సంక్షేమ పథకాలు గురించి లబ్దిదారులకు వారికి అందించిన సంక్షేమ ఫలాలు గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో కోడూరు మండలం ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.


టెన్త్ పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం: గురువారం నాడు మండలంలో గల టెన్త్ క్లాస్ పరీ పరీక్ష కేంద్రాలను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మస్తాన్ సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ఊటుకూరు జడ్పీహెచ్‌ఎస్, సిద్దార్థ హై స్కూల్, శ్రీ సరస్వతి హై స్కూల్, సంజాన్ హై స్కూల్ తోటమూల,జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంపలగూడెం లలోజరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. సదరు మౌలిక ఏర్పాట్లపై సంతప్తి చెందినట్లు స్థానిక విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ తెలిపారు. అనంతరం ఏపీమోడల్ స్కూల్ పెద్ద కోమెర, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలను సందర్శించినట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ శైలజ, ఎం.వెంకటలక్ష్మి తెలిపారు.



సేవా కార్యక్రమాలు విస్తృతం కావాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: సమాజంలో అట్టడుగు వర్గాలకు మేలు జరిగే కార్యక్రమాలు విస్తతం కావాలని కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి అన్నారు. నగరంలోని శ్రీ కన్యకాపపరమేశ్వరి విస్సంశెట్టి వెంకటరత్నం హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి అనుగ్రహ భాషణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం వర్థిల్లినప్పుడే సమాజంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. నాటి బ్రిటీష్ పాలన సమయంలోనే హిందూ హైస్కూల్స్ కమిటీ వంటి సంస్థలు విద్య ద్వారా సామాజిక చైతన్యం కోసం పాటుపడటం అభినందనీయమన్నారు. 1906 నుంచి హిందూ హైస్కూల్స్ కమిటీ శాఖోపశాఖలుగా నగరంలో విద్యాసంస్థలను కొనసాగించటం, ధర్మాచరణకు, సమాజంలో వివేకాన్ని పెంచటానికి పాటుపడటం గొప్ప విషయమన్నారు. తమ పీఠం పక్షాన ఉత్తర భారతదేశంలో అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తొలుత కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసు, కోశాధికారి అన్నం రామకష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ కమిటీ కోశాధికారి బాబావిజయకుమార్, పీఎస్-సీఎంఆర్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలువాది మల్లికార్జునరావు, పీ లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు..



ఇంటింటికీ జనసేన

ప్రజాశక్తి-వన్‌టౌన్: జనసేనాని వారాహిపై అవాకులు చవాకులు పేలుతున్న పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు వారాహిని చూస్తే వణుకు పుడుతోందని జనసేన పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ పోతిన వెంకట మహేష్ అన్నారు. గురువారం 'ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం' మొదటిరోజు ప్రచార కార్యక్రమం 34వ డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఖుద్దూస్ నగర్ వద్ద ప్రారంభమై నాలుగు అడ్డ రోడ్ల వరకు జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి మహేష్ కరపత్రాలు అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు అనేక సమస్యలను మహేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, రెడ్డిపల్లి గంగాధర్, తిరపతి అనూష, బత్తుల వెంకటేష్, సిగానంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాసరావు, తమ్మిన లీలా కరుణాకర్, సోమి గోవింద్, ఏలూరు సాయి శరత్, సంజీవరావు, స్టాలిన్ శంకర్, బొట్టా సాయి, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గడపకూ వైద్య సేవలు

'ఫ్యామిలీ డాక్టర్' ప్రారంభోత్సవంలో ఎంఎల్ఎ ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రతి గడపకు వైద్య సేవలందించాలనే సదుద్దేశంతో ప్రతి గ్రామానికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. గురువారం మండలంలోని బలుసుపాడు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా 104 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రతి పేదవానికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్య సేవలందించి చరిత్ర సష్టించారని, నేడు జగన్ మరొక అడుగు ముందుకు వేసి ప్రజల వద్దకే వైద్య సేవలు అందించాలని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యడ్లపల్లి సూర్యప్రకాష్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి నళినీ దేవి, డాక్టర్స్ అనిల్ కుమార్, స్రవంతి, వాసంతి, నాగరాణి, పోచవరం సిహెచ్‌ఓ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: కూనపరాజుపర్వ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తోటకూర రవిబాబు, సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ రామిళ్ల బాబురావు, పాకాలపాటి ప్రసాద్, పూల కోటేశ్వరరావు, రెడ్డిగూడెం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సందేశ్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.


జగ్గయ్యపేటలో...


రెడ్డిగూడెంలో...

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : విష్ణు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: ప్రతి కుటుంబానికి మహిళలే రథసారథులుగా వ్యవహరిస్తూ.. ఆర్థికంగా బలోపేతం అవ్వాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అజిత్ సింగ్ నగర్లోని లూనాసెంటర్లో గురువారం జరిగిన వైఎస్సార్ ఆసరా మూడో విడత ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీఎం జగన్‌కు కతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఓ యూసిడి శకుంతల, జోనల్ కమిషనర్ సృజన, సీడీఓ జగదీశ్వరి, నాయకులు హఫీజుల్లా, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, అమితాబ్, సురేష్, కంభగళ్ల రాజు, గెల్లిపోగు రాజు పాల్గొన్నారు.

నాగూర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

తెలుగు యువత విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు ఎస్.కె నాగూర్ జన్మదిన వేడుకలు గురువారం విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ నందు పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఆర్ మాధవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంను అఖండ మెజారిటీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు తెలుగుయువత గట్టిగా కృషిచేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పరిశపోగు రాజేష్, తెలుగు యువత నాయకులు పైలా సతీష్, దనేకుల నాని, ఫయాజ్, కోసూరు నూకరాజు, తమ్మిన శేఖర్, పవన్, అప్పన్న, దుర్గారావు పాల్గొన్నారు.

నాదెండ్లకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ గురువారం తెనాలిలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అకుపచ్చ కండువా వేసి, నాగలి బహుకరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. మహేష్‌తో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పైలా పవన్, ఏలూరి సాయి శరత్, సుకాసి భాను, రాజానాయుడు, సోమి మహేష్ తదితరులు ఉన్నారు.

19 కేంద్రాల్లో పాల సేకరణ

ప్రజాశక్తి-గంపలగూడెం: జగనన్న పాల వెలుగులో భాగంగా ఆయా కేంద్రాలకు పాల సేకరణ విస్తతంగా చేపట్టాలని గంపలగూడెం ఎంపీడీవో వైపి రెడ్డి కోరారు. గురువారం మండలంలోని ఊటుకూరు, పెనుగలను గ్రామాల్లో ఆయన సమీక్ష నిర్వహించారు. సమీక్షలో వాలంటీర్లు ,సమైక్య మహిళలు ఉండగా, రైతుల ద్వారా పాలను విరివిగా సేకరించాలని తెలిపారు. ప్రభుత్వం నుండి మహిళా రైతులకు వచ్చు సబ్సిడీలను ఆయన వివరించారు. మండలంలోని 19 కేంద్రాల్లో నిరంతరాయంగా ఈ పాల విలువ కొనసాగుతున్నట్లు ఎంపీడీవో వివరించారు.



40వ డివిజన్లో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక భవానీపురం 40వ డివిజన్ పున్నమి హోటల్ ఎదురుగా గల మహ్మదీయ మసీద్ ప్రాంగణంలో వున్న మదర్సలోని బాడేమియా ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఉదయం నుంచి ఉపవాసం వున్న వారితో కలిసి ఇఫ్తార్ విందు పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఖాజా, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి, 41వ డివిజన్ కార్పొరేటర్ ఇర్ఫాన్ ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, ఎన్టీఆర్ జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షులు కేసరి కష్ణారెడ్డి, క్వాలిటీ ఖాదర్, చిచ్చా, రోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణలంక పిఎస్ పరిధిలో పెరుగుతున్న నేరాలు

ప్రజాశక్తి-విజయవాడ

కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో అనేక సమస్యలు ఎదురుచూస్తున్నా పోలీసు అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గంజాయి విక్రయాల దగ్గర నుంచి ట్రాఫిక్ సమస్య, మందుబాబుల ఆగడాలు, దొంగతనాలు ఇలా అనేక సమస్యలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే తమకేమీ పట్టనట్లుగా పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఈ స్టేషన్ పరిధిలోనే కృష్ణా పరివాహక ప్రాంతం ఉండటం, జాతీయ రహదారి, కనకదుర్గమ్మ వారధి, పిఎన్ బస్‌స్టేషన్, అత్యధిక మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉండటంతో క్రైమ్ రేటు రోజురోజుకు పెరుగుతూనే ఉంది తప్ప... తగ్గే పరిస్థితి కనిపించడం లేదని నమోదు అవుతున్న వివిధ కేసుల సంఖ్య తెలియజేస్తోంది. ఇదంతా ఎందుకొచ్చిన గొడవ... అసలు కేసే కట్టకుండా వదిలేస్తే పోలా అన్న పద్ధతిలో ఇక్కడి పోలీసులు ఉన్నారని సమాచారం. ఈ స్టేషన్ పరిధిలో కృష్ణలంక, రాణిగారితోట, తారకరామానగర్, భూపేష్‌గుప్తానగర్, రణదివెనగర్, పద్మావతి ఘాట్, స్క్రూ బ్రిడ్జీ తదితర ఏరియాల్లో నిత్యం పలు ఘటనలు చోటుచేసుకుంటూనే ఉంటున్నాయి. స్థానిక బాలాజి నగర్ డిటిడిసి కొరియర్ ద్వారా తరలిస్తున్న క్రమంలో ఇటీవల రూ.20 లక్షల విలువ చేసే ఆరు లీటర్ల గంజాయి లిక్విడ్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్న విషయాన్ని కృష్ణలంక పోలీసుల దృష్టికి తీసుకెళ్లిగా ఆ విషయం తమకేమి తెలియదని చెప్పడం గమనార్హం. ఇదే విధంగా రామలింగేశ్వర్‌నగర్,రాణిగారితోట, భూపేష్‌గుప్తానగర్, రణదివెనగర్, పద్మావతి ఘాట్, కృష్ణలంక ఏరియాల్లో గంజాయి క్రయ, విక్రయాలు జరగడం బహిరంగ రహస్యం. విషయం పోలీసులకు సైతం తెలిసినప్పటికీ... నిందితులను పట్టుకోవడంలో కానీ.. ఆటువంటి వారి బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించడంలోగానీ స్థానిక పోలీసులు ఘోరంగా విఫలమవుతున్నారనే విమర్శ పెద్దఎత్తున జరుగుతుంది. దీంతో పాటు మందుబాబుల ఆగడాలు చెప్పడానికి వీలు లేకుండా పోయింది.

కృష్ణలంక ఏరియాలో రక్షిత మంచినీరు దొరకడం కష్టమేమో కానీ... 24/7 పద్ధతిలో వివిధ రకాల బ్రాండ్లతో కూడిన మద్యం యధేచ్చగా విక్రయాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా కృష్ణలంక బస్టాండ్ ఎదురు, రాణిగారితోట తదితర ఏరియాల్లో రోజంతా మద్యం విక్రయాలు నడుస్తూనే ఉంటాయి. కొందరు పోలీసులు ఈ బార్ అండ్ రెస్టాంట్లలోనే రోజంతా కాలక్షేపం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మరొక వైపున పెరిగిన ట్రాఫిక్ రద్దీతో కృష్ణలంక, వారధి, స్క్రూబ్రిడ్జీ తదితర ప్రాంతాల్లోని జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగడం సర్వసాధారణమైపోయింది. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా...పట్టించుకునే నాధుడే కనిపించడం లేదు. అటు నేషనల్ హైవే వారు కానీ, ఇటు ట్రాఫిక్ పోలీసులు, నగరపాలక సంస్థ అధికారులు కనీసంగా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంలేదు. స్టేషన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఆశీల అక్రమ వసూళ్లు ఆపాలి

కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి

ప్రజాశక్తి-గన్నవరం

సరుకులు రవాణా చేసేందుకు గన్నవరం వస్తున్న లారీల నుండి ఆశీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ వసూళ్లను నిలుపుదల చేయకుంటే ఆశీల పాటదారులపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడంతో పాటు హైకోర్టు ఎదుట నిలబెడతామని కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి హెచ్చరించారు. గురువారం గన్నవరంలోని సాయి లక్ష్మీ రోడ్ లైన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ ఇచ్చిన జీవో 551/2003 ప్రకారం లారీల నుండి ఆశీలు వసూలు చేయకూడదన్నారు. అయినప్పటికీ కొన్ని పంచాయతీల్లో ఆశీల పేరుతో పాటదారులు లారీల యజమానుల నుంచి రోజుకు ఒక్కో దానికి రూ.100 నుంచి రూ.300 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. తాము అనేకసార్లు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లగా వారు వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పంచాయతీల్లో లారీల నుండి ఆశీలు వసూలు చేయొద్దని చెప్పారని వివరించారు. గన్నవరం పంచాయతీ పరిధిలో ఆశీలు పాడుకున్న వ్యక్తులు వందల రూపాయలు అక్రమంగా లారీ యజమానుల నుండి వసూలు చేయడం సరికాదన్నారు. లారీ యజమానులు అడ్డం తిరిగితే గొడవలకు దిగి కొట్టేందుకు సిద్ధమవుతున్నారని, దీనిపై పోలీస్ స్టేషన్లలో తాము కేసులు పెట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రభుత్వం, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల పాటదారులు సొంతంగా రశీదులు ప్రింటింగ్ వేయించుకుని లారీల నుండి సొమ్ము దండుకుంటున్నారని విమర్శించారు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి అక్రమాలకు పాల్పడుతున్న పాటదారులను హైకోర్టు ముందు నిలబెడతామని హెచ్చరించారు. అసోసియేషన్ జిల్లా నాయకులు అన్నపురెడ్డి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గన్నవరం ప్రాంతంలో లారీల ఎగుమతులు, దిగుమతుల సమయంలో వందల రూపాయలు ఆశీలు కింద దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారనానరు. అదేమని లారీ డ్రైవర్లు ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతుండటం సరికాదన్నారు. ఇలాంటి చర్యలను లారీ యజమానులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. అక్రమ వసూళ్లకు తాము సహకరించే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని లారీ యజమానులు తీవ్రమైన నష్టాల్లోనూ, కష్టాల్లో ఉన్నారని వివరించారు. టాటా స్టీల్ కంపెనీ వద్ద రోజూ ఎగుమతి, దిగుమతుల కోసం వస్తున్న లారీల యజమానులను ఆశీల పేరుతో దండుకుంటున్నారని మండిపడ్డారు. గురువారం గన్నవరంలో సరుకులు దింపడానికి వచ్చిన ఓ మినీ వ్యాను డ్రైవర్ వద్ద ఆశీలు రూ.100 పాటదారు ఢిల్లీ నాగేశ్వరరావు, అతని మనుషులు వసూలు చేస్తే తాము కల్పించుకుని స్టేషన్లో కేసు పెడతామని హెచ్చరించి తిరిగి డబ్బులు ఇప్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అక్రమ వసూళ్ల విషయమై గన్నవరం పోలీస్ స్టేషన్ లో అధికారులకు వినతి పత్రం అందించామని, పంచాయతీ కార్యాలయంలో కూడా అధికారులకు వినతిపత్రం ఇస్తామన్నారు. అనంతరం హైకోర్టు, ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను విడుదల చేశారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి వీర వెంకయ్య, కోశాధికారి పాలడుగు నరేష్, గన్నవరం నాయకులు శ్రీహరిరావు, చెరుకూరి వేణు, దేవి శెట్టి సూరిబాబు, వింత రవీంద్రారెడ్డి, సి.ఏ కుమార్ పాల్గొన్నారు.



నిబంధనల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

పెదపారుపూడి ఎంపిపి గోగం సురేష్

ప్రజాశక్తి-పెదపారుపూడి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్జిఎస్) ద్వారా చేపడుతున్న పనుల్లో కూలీలు పెద్దఎత్తున పాల్గొనటం ద్వారా జీవనోపాధి పొందాలని పెదపారుపూడి ఎంపీపీ గోగం సురేష్ కోరారు. పెదపారుపూడిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పెదపారుపూడి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. అధికార యంత్రాంగం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఖచ్చితమైన కొలతలతో నిబంధనల మేరకు పనులు చేయించాలని అధికారులను కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్లో వ్యవసాయంలో పంటల సాగుకు నీరు సక్రమంగా అందించేలా కాలవలు తవ్వి పనులు చేపట్టాలన్నారు. వేసవిలో ఉపాధి కూలీలు ఎండ నుంచి ఉపశమనం కలిగించేందుకు టెంట్లు ఏర్పాటు చేయటం, త్రాగునీరు, మజ్జిగ వంటివి అందజేసే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.



బండి రామకృష్ణ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం 22వ డివిజన్ యానాదుల కాలనీ చెందిన వీరబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకు ఆపరేషన్ చేయడం వల్ల రెండు మాసాలు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు తెలిపారని బండి రామకృష్ణ తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబమని.వీరబాబు సంపాదన పై ఆధారపడిన కుటుంబం కావడంతో తల్లిదండ్రులు ఆవేదన చెందారని మా వంతు సాయంగా రూ.10వేలు కుటుంబానికి అందజేశామని రామకృష్ణ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ గాయాల పాలైన వీరబాబుని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, డివిజన్ ఇన్చార్జిలు మహమ్మద్ దాదా, కర్రీ మహేష్, కూనపురెడ్డి ప్రసాద్,చక్రి,గణేష్,తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న బండి రామకృష్ణ

నాదెండ్ల మనోహర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

అవనిగడ్డ : జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణా జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు గురువారం తెనాలి వెళ్లి ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు వెంకటేశ్వర చెప్పారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో మనోహర్ ను ఘనంగా సత్కరించినట్లు చెప్పారు. జనసేన నేతలు అర్జా కిరణ్ కాంత్, రాధిక, బండ్రెడ్డి మల్లికార్జునరావు, బోనం పాపారావు పాల్గొన్నారు.



సిఎం హామీలే నీటి మూటలంటూ టిడిపి వినూత్న నిరసన

అవనిగడ్డ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాటలు నీటి మూటలంటూ తెలుగుదేశం పార్టీ వినూత్నంగా గురువారం సాయంత్రం నిరసన తెలిపింది. టిడిపి నాయకులు ఆ పార్టీ కార్యాలయం నుండి ప్లాస్టిక్ కవర్లలో నీటిని నింపుకొని రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శనగా వచ్చి అక్కడ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అక్టోబర్ 20న అవనిగడ్డకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవనిగడ్డ-కోడూరు రహదారితో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లుగా ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. కోడూరు-అవనిగడ్డ రహదారికి 35 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ ఇప్పటికీ పరిపాలన ఆమోదం కూడా లభించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎదురుమొండి వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వారధి నిర్మాణంపై కూడా కాలయాపన చేస్తుండటం సరికాదన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్లలో తెచ్చిన నీటి మూటలను పగలగొట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే రాఘవ, మాచవరపు ఆదినారాయణ, ఘంటసాల రాజమోహన్‌రావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, దున్న రాజేష్, బచ్చు రఘునాథ్, గుంటూరు వినయ్, లింగం బాబూరావు, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, దాసినేని శ్రీనివాసరావు, కొండవీటి పాండురంగారావు, మెగావత్తు గోపి, చెన్ను గాంధీ, మెరుగు సోమిరెడ్డి, చెన్ను బాబూరావు కైతేపల్లి పరిశుద్ధరావు, దాసినేని సాంబయ్య, నలకుర్తి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న టిడిపి నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

బందరు శాసనసభ్యులు పేర్ని నాని

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రజా సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషిచేస్తున్నానని మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. బందరు మండలం పెదపట్నం పంచాయతీలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మచిలీపట్నం నియోజక వర్గం తీర ప్రాంతంలో అసైన్మెంట్, ప్రభుత్వ భూముల్లో వరి, ఆక్వా కల్చర్ సాగు చేసుకుంటున్నారన్నారు. ఎలాంటి చట్ట భద్రత కలిగిన పత్రాలు లేనందున గ్రామంలో గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారులు చనిపోయి ఉంటే వారి వారసులకు ఆ అసైన్మెంట్ పట్టా మంజూరు చేస్తారన్నారు. దీర్ఘకాలంగా ప్రభుత్వంలో సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తుంటే వారికి హెక్టారులో లోపు భూమి ఉంటే వారికి ప్రభుత్వం పట్టా మంజూరు చేస్తుందన్నారు. ఇప్పటివరకు 65 మంది లబ్ధిదారులు పెట్టుకున్న అర్జీలను గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడిదేశి అనూష, ఎమ్మార్వో సునీల్ బాబు, కృష్ణా జిల్లా కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ బాల యేసు, మండల వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు బాబు, ఎంపిడిఒ బాలకృష్ణ, వైసిపి కన్వీనర్లు, గృహసారథులు, గ్రామస్తులు, రైతులు, మహిళలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పేర్ని నాని

ధాన్యం నగదు చెల్లించకపోవటం దారుణం

మాజీ ఎంఎల్ఎ బోడే ప్రసాద్

ప్రజాశక్తి-ఉయ్యూరు

పండించిన పంటలకు మద్దతు ధర రాక అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా రైతులు పరిస్థితి దయనీయంగా తయారైందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పెనమలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోడె ప్రసాద్ ఆందోళన వ్యక్తంచేశారు. టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గురువారం కలవపాములలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు పరిస్థితి, తోలిన ధాన్యానికి డబ్బు రాక చేతిలో రూపాయి లేక ఇబ్బందులు పడుతున్న వైనాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా నకిలీ బటన్ నొక్కి సొంత నిధులు విడుదల చేస్తున్నట్టు కోట్లాది రూపాయలతో ఆర్భాటపు ప్రచారం చేసుకుంటునాన్రని విమర్శించారు. స్థానిక నాయకులు మురళి, వెల్లంకి సురేంద్ర, యలమంచిలి చిన్నబ్బాయి, శ్రీనివాసరావు, కోడే హరీశ్, పార్టీ నాయకులు వేమూరు శ్రీనివాసరావు, వెంకటనారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు సంగేపు రంగారావు, కొండా ప్రవీణ్, రఫీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, అంజిబాబు, పోతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోడే ప్రసాద్

గృహనిర్మాణ లక్ష్యంలో జిల్లాకు మొదటి స్థానం : కలెక్టర్



ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : భూముల రీసర్వే, గృహ నిర్మాణం, వ్యవసాయం, స్పందన తదితర అంశాలపై గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్లో పాల్గొని జిల్లా ప్రగతి గురించి వివరించారు. ఉగాది లక్ష్యాలను వివరించారు. 13,873 గృహాల నిర్మాణానికిగాను 14,004 గహాల నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు. తద్వారా 101 'శాతం లక్ష్యం సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. పూర్తయిన 14,004 గహాల్లో 76 శాతం గహాలకు విద్యుత్ సౌకర్యం, 74 శాతం గహాలకు తాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గ్రామాల్లో మల్టీపర్పస్ ఫెసిలిటి సెంటర్ల (గోడౌన్స్) నిర్మాణానికి జిల్లాకు మొదటి దశలో 106, రెండో దశలో 41 కేటాయించగా, 55 గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. వీటిలో 33 హ్యాండోవర్ చేసినట్లు తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 200 మినీఫిష్ రీటైల్ ఔవుట్‌లెట్స్ ఏర్పాటు లక్ష్యం కాగా, 39 గ్రౌండింగ్ అయ్యాయన్నారు. డాక్టర్ వైయస్ఆర్ చేయూత పథకం కింద రుణాలు అవసరమైన 7,798 మంది లబ్ధిదారులకుగాను 4,950 మందికి బ్యాంకు రుణాలు మంజూరు కాగా 3,365 యూనిట్లు గ్రౌడింగ్ అయ్యాయని తెలిపారు. వ్యవసాయశాఖకు సంబంధించి నూరు శాతం ఈక్రాప్ బుకింగ్ పూర్తికాగా, 96 శాతం ఈకేవైసీ పూర్తయినట్లు తెలిపారు. వైయస్ఆర్ యంత్రసేవ పథకం కింద ఆర్‌కే స్థాయిలో పిహెచ్‌సిల (రైతు గ్రూపులు) గ్రౌండింగ్ కు సంబంధించి 129 రైతు గ్రూపుల ఏర్పాటు లక్ష్యం కాగా 125 గ్రూపులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిలో 77 గ్రాపులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసినట్లు, 71 గ్రూపులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీకి సంబంధించి 33,190 లక్ష్యానికిగాను, 32,574 భూహక్కు పత్రాలు జనరేట్ చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన భూములకు ఇప్పటిదాకా 38,841 సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమీక్షలో రాష్ట్ర కేంద్రం నుండి సీసీఎల్ఎస్ఐ సాయిప్రసాద్, జిల్లా కేంద్రం నుండి డిఆర్ఒ ఎం. వెంకటేశ్వర్లు, ఎడి సర్వే గోపాల్రా రాజ్, డిఆర్‌డిఒ పీడీ పి.ఎస్ఆర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, డిపివో నాగేశ్వర నాయక్, జిల్లా సహకారశాఖాధికారి ఫణికుమార్ పాల్గొన్నారు.

వృద్ధుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-తెనాలి : రూరల్ గ్రామం కఠెవరంలో ఓ వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మరణించాడు. పోలీసులకు గ్రామస్తులు సమాచారం ఇవ్వటంతో, వారు వృద్ధుని వద్ద లభ్యమైన ఆధారాలతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సేకరించిన వివరాల ప్రకారం....ఎన్టీఆర్ జిల్లా నిడమానూరుకు చెందిన వృద్ధుడు గొల్లపూడి భాస్కరరావు(73) కఠెవరం గ్రామంలో పంచాయతీ బల్లపై మృతిచెంది ఉన్నాడు. పక్కనే పురుగు మందుల డబ్బా ఉండటం, నోటి నుంచి నురుగ రావటంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. వృద్ధుడి భార్య దాదాపు 30 ఏళ్ల క్రితమే చనిపోగా, ఓ కుమార్తె కూడా ఇటీవలే మరణించింది. మరో కుమార్తెకు భర్తతో విభేదాలున్న నేపథ్యంలో భాస్కరరావు అక్కడ వృద్ధాశ్రమాల్లో కాలం వెళ్లదీస్తున్నాడు. పాల్వంచ వృద్ధాశ్రమంలో ఉంటున్న ఆయన మూడు రోజుల క్రితం ఆశ్రమం నుంచి బయటకు వచ్చేశాడు. బుధవారం రాత్రి కఠెవరం చేరినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు వచ్చి మృతదేహాన్ని తీసుకువెళ్లారు.



నేడు 'డయల్ యువర్ పోలీసు కమిషనర్'

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం "డయల్ యువర్ పోలీస్ కమిషనర్" కార్యక్రమం జరుగుతుంది. ప్రజలు నేరుగా తమ సమస్యలపై పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటాతో మాట్లాడేందుకు ఉదయం 11 - 12 గంటల మధ్య 0866-2490613 నెంబర్‌కు ఫోన్ చేయాల్సి ఉంటుంది.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, మంటాడ గ్రామం, మంటాడ గ్రామ రీ.సర్వే.నెం.107/2లో చ.గ.118.6/16లు విస్తీర్ణము గల నివేశన స్థలం అందుగల ఆర్‌సిసి భవంతిని నా క్లయింట్ అయిన పమిడిముక్కల మండలం, మంటాడ గ్రామ కాపురస్తులైన కోడేబోయిన పుండరీకాక్షుడు గారి కుమారుడు భీమేశ్వరరావు గారికి వారి తల్లిగారైన కోడేబోయిన రత్నయిబాయి గారు వ్రాయించి యిచ్చిన శెటిల్‌మెంట్ దస్తావేజు ఉయ్యూరు సబ్ రిజిష్టారు వారి కార్యాలయములో దస్తావేజు నెం.1221/2016గా రిజిష్టరు కాబడిన నా క్లయింటుకు సంక్రమించియున్నది. సదరు ఆస్థికి లింకు దస్తావేజు నెం.972/1986గా ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారువారి కార్యాలయములో రిజిష్టరు కాబడియున్నది. ది.30-03-2023వ తేదీన నా క్లయింట్ అయిన కోడేబోయిన భీమేశ్వరరావు తన మోటారు సైకిల్‌పై పైన ఉదహరించిన 972/1986 నెంబరు గల లింకు దస్తావేజును ఒక కవర్‌లో పెట్టుకొని మంటాడ సెంటర్‌లో జిరాక్స్ తీయించుటకు వెళ్ళుచుండగా మార్గమధ్యమంలో లింకు దస్తావేజు ఉన్న కవర్ జారిపడిపోయినది. పైన ఉదహరించిన 972/1986 ఒరిజినల్ లింకు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

టి.చంటిబాబు, య.కామ్,ఎల్.ఎల్.యమ్,
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు.
ఫోన్.నెం.08676-234130
సెల్.నెం.9393534130,
7075013030

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మధిర బ్రాంచ్ వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్థిని రిజిష్టర్ తనఖా చేయించుకొని చెన్నూరి మేరి, వయస్సు : 33సం॥లు, భర్త : చెన్నూరి అప్పారావు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 15-19, పెనుగంచిప్రోలు గ్రామం మరియు మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా. గారికి ఋణం ఇచ్చుటకు సంబంధించి సదరు షెడ్యూలు స్తిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితన అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా, పెనుగంచిప్రోలు మండలం, పెనగంచిప్రోలు గ్రామపంచాయతీ పరిధి లోని ఉండబడిన పెనుగంచిప్రోలు గ్రామములోని ఆర్.ఎస్.నెం. 458/1రు దాఖలా య.6-00 సెంట్లు మింజుమలె య. 0.64 సెంట్లులో నాకు జి. పి.ఎ. దస్తావేజు దాఖలా హక్కు గల ప్లాట్ నెం. 9 పార్ట్ య. 0.05 సెంట్ల 739చ లిం., లు లేక చ.గ. 277.77 లులో య. 0.02 సెంట్ల 739 చ. లిం.లు లేక చ.గ. 132.56 లు (నూట ముప్పది రెండు పాయింట్ ఆరు చదరపు గజములు),డాక్యుమెంట్ నెం.467/2023, ఖాళీ నివేశన స్థలం. యిందులో ఏ విధమైన కట్టడములు లేవు. డోర్ నెం. 11-45 సమీపములో గల స్తిరాస్తినకు హద్దులు : **తూర్పు** : అ.50 లు ప్లాట్ నెం. 10 దాఖలా స్థలం, **దక్షిణం** : అ. 23.86 లు ప్లాట్ నెం. 8 దాఖలా స్థలం. **పడమర** : అ 50 లు నా తాలూకా (కావేటి మసేన్‌రావు) జిపిఎ దాఖలా స్థలం, **ఉత్తరం** : అ 23.86 లు అ 24 లు వెడల్పు గల రోడ్డు.

దండా సుధాకర్, అడ్వకేట్
ఖమ్మం, సెల్ : 9399311809

ఇంటి వద్దకే ఆధునిక ఉచిత వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు, మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. బిపి, షుగర్, గుండె జబ్బులు, కాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి వ్యాధి తీవ్రతను పరిశీలించి మందులను అందిస్తారని తెలిపారు. ఒకే వైద్యుడు పలుమార్లు అదే గ్రామంలో ఉన్న అదే రోగిని సందర్శించడం ద్వారా, ఆ పేషెంట్‌కు, డాక్టర్‌కు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఆ డాక్టర్‌కు ఆ పేషంట్ హెల్త్ ప్రొఫైల్‌పై పూర్తి అవగాహన ఉండటంతో మెరుగైన చికిత్స అందించడం సులభతరం అవుతుందన్నారు, వైద్యునికి ఆ గ్రామంపైన కూడా పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రతి వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో 14 రకాల టెస్టులు, 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇ- సంజీవని వీడియో టెలీ మెడిసన్ సేవల ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలను గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతను గుర్తించి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని 239 వైస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.

అనంతరం ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం పైనుండి పడి సుమారు 15 ఏళ్ల నుండి నడుము నొప్పితో బాధపడుతూ చికిత్స పొందుతున్న శీలం సత్యనారాయణ రెడ్డిని కలెక్టర్, ఎంఎల్ఎ తదితరులు పరామర్శించి ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా వైద్య సహాయం అందేలా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రవీంద్ర, ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, వైసీ ఎంపీపీ షేక్ నాగుల్ మీరా, జడ్పిటీసీ సభ్యులు అమర్లపూడి కీర్తి సౌజన్య, ఏఎంసీ చైర్మన్ కోటేరు మల్లేశ్వరి సూర్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ శీలం రమణారెడ్డి, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, నాయకులు పసుపులేటి సాయిబాబు, శేషగిరి రావు పాల్గొన్నారు.


చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి : కొనకళ్ల

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకూ జిల్లాలో జరిగే పర్యటనను జయప్రదం చేయాలని టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు కొనకళ్ల నారాయణరావు కోరారు. గన్నవరం (హనుమాన్ జంక్షన్) : ఈనెల 13న గుడివాడలో జరుగనున్న 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు కొనకళ్ల నారాయణ రావు పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు గురువారం బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో జిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాపులపాడు మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అధ్యక్షత వహించగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండల పార్టీ కార్యదర్శి సురేష్, టిడిపి సీనియర్ నాయకులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, గుండపనేని ఉమా వరప్రసాద్, వేగిరెడ్డి పాపారావు, వేములపల్లి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల సూర్యం, బాపులపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, యలమంచిలి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి 5కోట్ల మంది ఆంధ్రులను మోసం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్‌మోహనరెడ్డి, గుడివాడలో క్యాసీనో సెంటర్‌ను పెట్టి పరువు తీసినా కొడాలి నానికి బుద్ధి చెప్పే విధంగా ఈ నెల 13న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్డు షోను నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, రావి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 12,13,14 తేదీల్లో ఉభయ కృష్ణాజిల్లాలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్నారన్నారు. 12న నూజీవీడు, 13న సాయంత్రం 4 గంటలకు గుడివాడలో జరిగే రోడ్డు షోలో పాల్గొంటారన్నారు.



అదేరోజు రాత్రికి నిమ్మకూరులో బసచేస్తారన్నారు. 14న మచిలీపట్నంలోని కోనేరు సెంటర్‌లో బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, కమ్మిలి విఠల్, చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి, పట్టణ,రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, యార్లగడ్డ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ (కృష్ణా) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి కష్ణా జిల్లాల పర్యటనలో భాగంగా 12వ తారీఖున సాయంత్రం మచిలీపట్నం లో రోడ్ షో లో పాల్గొంటారని కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాయణరావు గురువారం ప్రకటనలో తెలియజేశారు. అనంతరం రాత్రికి నిమ్మకూరులో బస చేస్తారన్నారు. 13 వ తారీఖున ఉదయం నిమ్మకూరులోని నాయకులతో, అన్న నందమూరి తారక రామారావు బంధువులతో, ఎన్టీఆర్ శత జయంతోత్సవ కార్యక్రమాల గురించి చర్చిస్తారని, అనంతరం సాయంత్రం గుడివాడ లో రోడ్ షో లో పాల్గొంటారన్నారు.

చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర భవిష్యత్తు : వెనిగండ్ల రాము

గుడివాడ : రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయకత్వంలోనే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోయిన బడుగు, బలహీన వర్గాలు చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. ఆయన కార్యాలయంలో గురువారం గుడివాడ రూరల్ మండలం సీపూడి గ్రామానికి చెందిన 50 మంది యువత, వైసిపి కార్యకర్తలు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నేత వెనిగండ్ల రాము పార్టీ కండువాలు కప్పి, వైసిపి కార్యకర్తలను టిడిపిలోకి ఆహ్వానించారు. టిడిపి నాయకులు తులసి, గుత్తా చంటి, అరికెపూడి రామశాస్త్రులు, అడుసుమిల్లి లక్ష్మణరావు, నిమ్మగడ్డ సత్యసాయి, తులసీరాణి, శంకరంపాడు, తుమ్మలపల్లి సర్పంచ్ లు కైలా సుబ్బారావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల 'ఫ్యామిలీ డాక్టర్' ప్రారంభం



ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారంనాడు రాష్ట్రప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాంను ప్రారంభించారు. మొవ్వ : మొవ్వ మండలంలో గురువారం నుంచి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. మండలంలోని అయ్యంకిలో ఉదయం పూట ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, సర్పంచ్ నాగన్న బోయిన సునీల్ కుమార్, కార్యదర్శి ఎడివిఎల్ ప్రసాద్ పాల్గొనగా వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి 65 మందిరోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ ఫిజీషియన్/104 క్యాంపులు నిర్వహించారు. ఈ క్యాంపులో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. గర్భవతులకు, బాలింతలకు పరీక్షలు నిర్వహించారు, అనంతరం ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను విజిట్ చేసివిద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు సూపర్వైజర్ బి విజయ్ కుమార్, హెచ్.వి. విజయ దుర్గ, ఎం ఎల్ హెచ్ పి సంధ్య, ఏఎన్ఎం ఎం జ్యోతి, డీఈవో. కె కోమలి, డ్రైవర్ రవీంద్ర, ఆశా వర్కర్స్ నవీన, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు మధ్యాహ్నం నుంచి భట్ల పెనుమర్రు గ్రామంలో నిర్వహించిన ఈ ప్రోగ్రాంలో కార్యదర్శి దేగలర్ఘూన్సీ లక్ష్మి మహిళా సూపర్వైజర్ విజయ కుమారి, ఎం ఎల్ హెచ్ పి డి అమిత, ఆశ వర్కర్ రాణి తదితరులువైద్య బందంతో పాల్గొన్నారు. ఈ గ్రామంలో 74 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. **గన్నవరం :** మండలంలోని బుద్ధవరం గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సేవలు గురువారం నుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని సర్పంచ్ బడుగు బాలమ్మ తెలిపారు. తొలుత హెల్త్ క్లినిక్కు పెద్దఆవుటపల్లి పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ హిమబిందుతో కలిసి గ్రామ సర్పంచి బడుగు బాలమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఈ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్లినిక్ ద్వారా ప్రతినెల రెండు సార్లు పీహెచ్సీ వైద్యుల పర్యవేక్షణలో ప్రజలకు వైద్య పరీక్షలు జరిపి మందులు ఇస్తారన్నారు. వైద్య సిబ్బంది డి.సీతారామయ్య, అనిత, రజిత, పావని, లక్ష్మీసుమంత పాల్గొన్నారు. **గన్నవరం (ఉంగుటూరు) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్యామిలీ క్లినిక్‌ను గురువారం మానికొండలో ఎంపీడీవోతో పాటు ఇందుపల్లి పిహెచ్‌సి డాక్టర్లు ప్రారంభించారు. డాక్టర్ బి శిరీష మాట్లాడుతూ ఇకపై గ్రామాల్లో ప్రజలు డాక్టర్ కోసం వెళ్లాల్సిన అవసరం లేదని డాక్టర్ స్వయంగా గ్రామానికి వస్తారని, ఇళ్ల దగ్గర డాక్టర్ సేవలు చేస్తారని పేర్కొన్నారు. ఇందుపల్లి పిహెచ్‌సి డాక్టర్లు వివి సుబ్బారావు, బి శిరీష, సిహెచ్‌ఓ మౌనిక పాల్గొన్నారు.





ఆంజనేయపురంలో...

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు మండలం, ఆంజనేయపు రం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి గురువారం ప్రారంభించారు. గ్రామీ ణ పేదలను ప్రయివేటు ఆసుపత్రులలో అయ్యే అధిక వైద్యఖర్చుల నుండి వి ముక్తి చేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్సార్ హెల్త్ క్లినిక్ లను నిర్మించి ఫ్యామి లీ డాక్టర్లు ద్వారా వైద్యం అంది స్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రామింగ్ అధి కారి డాక్టర్ మాధవి, జడ్పీటీసీ యర్రమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, ఆంజనేయపు రం సర్పంచ్ మామిడి కుటుంబరావు, లక్ష్మీపురం ఎంపీటీసీ మామిడి కోటేశ్వరి, చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కళ్యాణ్ చక్రవర్తి, పిఎసిఎస్ ఛైర్మన్లు తాళ్లూరి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఆదర్శవంతమైన సమాజం, విశాల భావాల వ్యక్తిత్వానికి ప్రేరణ ఇచ్చేది అభ్యుదయ సాహిత్యమని మాజీ శాసనమండలి సభ్యులు, పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. అలాంటి సాహిత్యం, కళల ప్రోత్సాహంతో జన చైతన్యానికి కృషి చేస్తున్న



బహుజన సాహిత్య అకాడమీ సేవలు ప్రశంసనీయమన్నారు. బహుజన సాహిత్య అకాడమీ 3వ స్టేట్ కాన్ఫరెన్స్, నేషనల్ అవార్డ్స్ 2023 ప్రధానోత్సవ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఉయ్యూరులోని తన కార్యాలయంలో గురువారం వైవిబి రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 14 సాయంత్రం 5 గంటలకు స్థానిక బైపాస్ రోడ్ అయ్యప్ప స్వామి గుడి సమీపంలోని గ్రీన్ ల్యాండ్ రిసార్ట్స్ ప్రాంగణంలోబి.ఎస్.ఏ. స్టేట్ కాన్ఫరెన్స్ తో పాటు వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులను అవార్డులతో సత్కరించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సగర సాధికార అధ్యక్షులు జంపన శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి, ఆకునూరు సర్పంచ్ గోలి వసంత కుమార్, తెదేపా నాయకుడు చలపాటి శ్రీను, బిఎస్ఏ ప్రతినిధులు ఖలీల్ రెహమాన్, నారగాని రజిని, కోలా దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

వరి కుప్పలకు జియోట్యాగింగ్ : ఎస్ఇ

ప్రజాశక్తి-పెదపారుపూడి

కలెక్టర్ ఆదేశం మేరకు మిగిలిపోయిన వరి కుప్పల్ని జియో టాకింగ్ చేయాలని పంచాయతీరాజ్‌శాఖ ఎస్ఇ పి.వి.రమణరావు కోరారు. గురువారం మండల కేంద్రమైన



పెదపారుపూడి గ్రామంలో మిగిలిపోయిన కుప్పలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో రమణరావు మాట్లాడారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంకా నూర్పిళ్లు జరగకుండా మిగిలిన వరి కుప్పలకు జియో టాక్ చేయాలని సూచించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి ఎం.నాగిరెడ్డి, పిఎసిఎస్ సెక్రటరీ నాగరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ అజయ్ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి : కర్లపాటి

జగ్గయ్యపేట : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలపై ప్రత్యేకంగా దష్టి సారించాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు, రాష్ట్రప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు విజ్ఞప్తిచేశారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అంతర్గత రహదారులు ప్రధానంగా జగ్గయ్యపేట, చిల్లకల్లు రహదారి అభివృద్ధికి సామినేని ఉదయభాను కృషిని ప్రశంసిస్తూ ఒక బహిరంగ లేఖను మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో వ్యాపార అవసరాల కోసం ట్యాంకర్ల కొద్దీ జరుగుతున్న నీటి వినియోగంపై దృష్టి సారించాలని కోరారు. తద్వారా భూగర్భ జలాలను పరిరక్షించాలని ఆయన ఎమ్మెల్యేకు సూచించారు. రహదారులు మెరుగుపరచటం స్థానిక ప్రజల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోందన్నారు.

అల్ట్రాసౌండ్ పరిజ్ఞానంతో అద్భుత ప్రయోజనాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక అల్ట్రాసౌండ్ పరిజ్ఞానంతో అద్భుత ప్రయోజనాలు లభిస్తున్నాయని అమెరికాలోని మేయో క్లినిక్ అనస్థీషియా నిపుణులు డాక్టర్ హరి కలగర అన్నారు. విజయవాడ అనస్థీషియా అసోసియేషన్, విజయవాడ క్రిటికల్ కేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల గురువారం ప్రారంభమైంది. తాడిగడపలోని కామినేని హాస్పిటల్స్‌లో జరుగుతున్న ఈ వర్క్ షాప్ లో భాగంగా పోకస్ పేరుతో నిర్వహించిన తొలిరోజు సదస్సును ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియా (ఐఎస్ఎ) ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వి.భీమేశ్వర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దేశ విదేశాలకు చెందిన దాదాపు వంద మంది అనస్థీషియా నిపుణులు పాల్గొన్న ఈ సదస్సులో అనస్థీషియా రంగానికి సంబంధించి నూతన ఆవిష్కరణలు, అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక చికిత్సా విధానాల గురించి చర్చించారు. డాక్టర్ హరి కలగర ప్రసంగిస్తూ ఆధునిక చికిత్సా విధానాలను అవలంభించడం ద్వారా పేషెంట్లకు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్సలు అందించడం సాధ్యపడుతుందన్నారు. కార్యశాలకు సారథ్యం వహిస్తున్న ప్రముఖ అనస్థీషియన్ డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ అత్యాధునిక అల్ట్రాసౌండ్ పరిజ్ఞానం ద్వారా నిమిషాల వ్యవధిలో సమస్యను గుర్తించవచ్చని, అత్యవసర చికిత్స అందించే సమయంలో పేషెంటును నిర్ధారణ పరీక్షల కోసం ఎక్కడికీ తరలించే అవసరం లేకుండానే సమస్యను గుర్తించవచ్చని వివరించారు. రక్తం గడ్డ కట్టిన స్థానాన్ని గుర్తించడమే కాకుండా, ప్రమాదాల్లో అంతర్గత రక్తస్రావం జరిగినప్పుడు రక్తస్రావం ఏ స్థాయిలో జరిగిందనే విషయాన్ని కచ్చితంగా



నిర్ధారించవచ్చని వెల్లడించారు. ఈ ఆధునిక పరిజ్ఞానం ద్వారా చికిత్సలో ఆలస్యం లేకుండా చూడవచ్చని, త్వరితగతిన చికిత్స అందించడం ద్వారా రోగుల ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగుపడతాయని తెలియజేశారు. వర్క్ షాప్‌లో రెండోరోజైన శుక్రవారం అల్ట్రాసౌండ్ గైడెడ్ రీజనల్ అనస్థీషియా (యుజిఆర్‌ఎ) సెషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వినతి, కామినేని హాస్పిటల్స్ సీవోవో డాక్టర్ వెనిగళ్ల నవీన్, క్లస్టర్ హెడ్ పి.సునీల్ తదితరులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.



దుర్గగుడి అధికారుల గిరిప్రదక్షిణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు గిరిప్రదక్షిణ ప్రారంభించారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, విద్యాధరపురంలోని కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా ఆలయానికి చేరుకున్నారు. గిరిప్రదక్షిణలో మహిళల కోలాట నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కష్ణ చింకా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాల కష్ణారావు దంపతులు గురువారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

నేడు నదీ విహారం

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు నదీ విహారం కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబ, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. అమ్మవారి చైత్రమాస బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.

లాభాల బాటలో నున్న పిఎసిఎస్

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) సభ్యులు 1,450 మందికి 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ.18.50 లక్షల డివిడెండ్లను గురువారం పంపిణీ చేసింది. అంతేగాకుండా సొసైటీ లాభాల నుంచి గతంలో పంపిణీ చేసిన 6 శాతం డివిడెండ్‌ను 12 శాతానికి పెంచేందుకు సొసైటీ అధ్యక్షుడు పోలారెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం ఆమోదం తెలిపింది. సొసైటీ 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 కోట్ల లాభాన్ని ఆర్జించగా, అందులో 12 శాతం చొప్పున డివిడెండ్లు రూ.18.50 లక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్‌లో మెరుగ్గా వరి ధాన్యం వ్యాపారం చేసినందుకు సచివాలయం వ్యవసాయ సహాయకులు బిందు, మౌనికలను సన్మానించారు. అనంతరం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ సొసైటీ సగటున రూ.కోటి చొప్పున నిరంతరం లాభాలు సాధిస్తోందని తెలిపారు. రైతులకు వచ్చిన లాభాలపై డివిడెండ్‌లను ఖరీఫ్ సీజన్ పెట్టుబడిగా ఉపయోగించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నున్న పంచాయతీ ఉప సర్పంచ్ కలకోటి బ్రహ్మాండారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు భీమవరపు ముత్తారెడ్డి, డిల్లి లక్ష్మి, సొసైటీ సీఈవో టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



లారస్ ల్యాబ్స్‌తో పిబి సిద్ధార్థ ఒప్పందం



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ ఔషధ తయారీ సంస్థ లారస్ ల్యాబ్స్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. లారస్ ల్యాబ్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వి.రవికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.మనోరంజని ఒప్పంద పత్రాలు మార్చుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు లారస్ ల్యాబ్స్ సంస్థ అందించే నైపుణ్యాలు ప్రయోగపూర్వకంగా నేర్చుకోవడం ద్వారా ఆ సంస్థలో ఇంటర్న్ షిప్, ఉపాధి అవకాశాలు కల్పించడానికి మార్గం సుగమం అవుతుందని కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. రాష్ట్రంలోని డిగ్రీ విద్యార్థులందరికీ ఉన్నత విద్యా మండలి ఇంటర్న్ షిప్ ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించిన నేపథ్యంలో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఈ అవగాహనా ఒప్పందం ఉపకరిస్తుందని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి మనోరంజని మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా సిద్ధార్థ విద్యాసంస్థల డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ రసాయన శాస్త్ర విద్యార్థులకు లారస్ ల్యాబ్స్ సంస్థలో ప్రొడక్షన్, క్వాలిటీ కంట్రోల్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో ఉపాధి అవకాశాలు విరివిగా లభిస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లారస్ ల్యాబ్స్ మానవ వనరుల విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావు, హెచ్ఆర్ మేనేజర్ డి.సునీత, డిగ్రీ రసాయన శాస్త్ర ఇంఛార్జి డాక్టర్ పి.టి.యస్.ఆర్.కే.ప్రసాదరావు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు ఎన్‌టిటిపిఎస్ చర్యలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం


ఎన్‌టిటిపిఎస్ ఎన్విరాన్మెంట్ ఈఈ బాబురావు షాబుఖారి బాబా దర్గా మసీదు ప్రాంగణాన్ని సందర్శించారు. ఎన్టీపీఎస్ కాలుష్యం వల్ల కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హజ్రత్ సయ్యద్ షాబుఖారి దర్గాకు వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న ఫిర్యాదు మేరకు షాబుఖారి బాబా దర్గా, మసీదు ప్రాంగణం పరిశీలించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలుష్యంతో దర్గా ప్రాంగణమంతా నల్లగా అయిపోతుందని, మసీదులో కనీసం నమాజ్ చేసుకునేందుకు కూడా యాత్రికులు ఇబ్బంది పడుతున్నారని, సిబ్బందికి శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని ఈఈకి విన్నవించారు. అదే విధంగా వెంటనే చెట్లు నాటించాలని, దర్గా మసీదులో పనిచేసే సిబ్బందికి, ముతవల్లీలకు, ఇమామ్‌లకు హెల్త్‌కార్డ్ ఇవ్వాలని, షెడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఈఈ సమస్యను అధికారుల దృష్టికి



తీసుకెళ్తామని, త్వరలోనే కాలుష్య నివారణకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా, దర్గా ముతవల్లి షాజహాన్ బాబు, కాజా తదితరులు పాల్గొన్నారు.

‘లీ’ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఏస్ టర్టిల్ ఆధ్వర్యంలో ‘లీ’ బ్రాండ్ షోరూమ్‌ను గురువారం ఉదయం గాయత్రినగర్ స్టెల్లా కళాశాల ఎదుట శాసన సభ్యులు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీన్స్‌లో అత్యుత్తమ బ్రాండ్ లీ షోరూమ్ విజయవాడ నగరంలో ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. మెన్స్ వేర్‌లో అగ్రగామిగా ఉన్న లీ ఉత్పత్తులను నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరిమాన్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు శిరీష్, సూర్యనారాయణ, శ్యామ్ అనిరుధ్ మాట్లాడుతూ వరిమాన్ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొట్ట మొదటి ‘లీ’ బ్రాండ్ ఫ్రాంచైజీని విజయవాడ నగరంలో ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో అన్ని ప్రాంతాలలో ప్రారంభిస్తారన్నారు. షోరూమ్‌లో ఎక్స్‌క్లూజివ్‌గా మెన్స్‌వేర్‌లో కిడ్స్, యువత కోసం ప్రత్యేకంగా డెనిమ్ టీ షర్టులు, షర్టులు, ఫ్యాషన్ వేర్ లభ్యమవుతాయని తెలిపారు. జీన్స్‌లో రెగ్యులర్‌ఫిట్‌తో పాటు లూజ్ ఫిట్, సేన్ ఫిట్ ప్రీమియం ప్రొడక్ట్సు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.



9న సూపర్‌క్వీన్-2 ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఈ నెల 9వ తేదీన జీ తెలుగు ఛానల్‌లో సూపర్ క్వీన్-2 ప్రారంభమవుతుందని ఛానల్ ప్రతినిది కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు హీరోయిన్ కాజల్‌అగర్వాల్ ప్రారంభిస్తారని అన్నారు. ప్రేక్షకులకు చక్కని వినోదం అందించడంతో పాటుగా మహిళల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ అన్నారు. ఏప్రిల్ 16 నుండి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు.

‘సోచ్’ వేసవి కలెక్షన్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వేసవి సందర్భంగా సోచ్ రెడీమేడ్ షోరూమ్ నూతన కలెక్షన్స్‌ను ఆవిష్కరించినట్లు సోచ్ షోరూమ్ నిర్వాహకులు రామ్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంప్రదాయ భారతీయ కళలు, చేతి పనులతో చేసిన ఉత్పత్తులను సమ్మర్ కలక్షన్స్‌గా తీసుకువచ్చినట్లు తెలిపారు. వినూత్నకమైన నేత కలక్షన్స్‌తో పాటు గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో కనిపించే లిప్పన్ మురల్ క్రాఫ్ట్స్, మ్యూజ్ ఆఫ్ మిర్రర్స్, సంప్రదాయ ఇకత్ నేత వస్త్రాలు, సోచ్ స్ప్రింగ్ కలెక్షన్స్‌గా తీసుకువచ్చినట్లు తెలిపారు. వీటితో పాటు చీరలు, సల్వార్, సూట్లు, కుర్తాలు, టునిక్స్, కుర్తా సెట్లు, లెహంగాలు, ఉంటాయన్నారు. వినూత్నమైన డిజైన్లలో ప్రతి ఒక్కరికీ నచ్చే విధంగా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈసమ్మర్ కలక్షన్స్ ప్రారంభ ధర రూ.798 నుండి ప్రారంభమవుతాయని, ఎం.జి.రోడ్డులోని సోచ్ షోరూమ్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని షోరూమ్‌లలో ప్రత్యేక వేసవి కలక్షన్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థిక పరిపుష్టి సాధించాలని గ్లోబల్ గాస్పెల్ ఔటొరిచ్ ట్రస్ట్ మినిస్ట్రీస్ చైర్మన్ సిహెచ్.అబ్రహాం సూచించారు. మినిస్ట్రీస్ చర్చిలో వంద రోజుల కుట్టు శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ మహిళల స్వయం ఉపాధికి దోహదపడుతుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనతోనే అభివద్ధి సాధ్యమన్నారు. రెండో విడత కుట్టు శిక్షణ శిబిరాన్ని కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ గాస్పెల్ ఔటొరిచ్ ట్రస్టు మినిస్ట్రీస్ సెక్రటరీ సిహెచ్.ఐజాక్ వ్యాట్స్, ట్రెజరర్ సిహెచ్.మేరీ పుష్పలత పాల్గొన్నారు.